# వలసలు లేకుండా చేశాం..



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి తిలకం పెట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

- **ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**

మూసాపేట, నవంబర్1: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వలసలను నిరవారించుకున్నామని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని స్ఫూర్తి తాండాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందరబంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మన రాష్ట్రం నుంచి 14లక్షల మంది బొంబాయి లాంటి ప్రాంతాలకు వలసలు వెళ్లేవారని రాష్ట్రం ఏర్పడినంతరం ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికే వలసలు వచ్చేలా ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేశారని అన్నారు. ముఖ్యంగా బీఆర్‌ఎస్ అధికారంలో వస్తేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే అనంతరం చక్రాపూర్, కనకాపూర్‌తాండా, జానంపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఎమ్మెల్యే కు అడుగడునా పూలవర్షం కురిపిస్తూ నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనర్సింహాయాదవ్, సర్పంచులు లలిత, శైలజా, శ్రీనివాసులు, నర్సిములు, ఎంపీటీసీలు నక్క అంజనేయులు, పల్లవి, బీఆర్‌ఎస్ నాయకులు నర్సింహ్మారెడ్డి, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారం**

కొత్తకోట, నవంబర్1: పట్టణంలోని 4,5,8 వార్డులలో బుధవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు,మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని పేద మహిళలకు రూ.400లకే సిలిండర్, సౌభాగ్య లక్ష్మి పథకం, సన్నబియ్యాన్ని అందిస్తుందన్నారు. అలాగే రైతులకు రైతుబంధు పెంపు, అగ్రవర్ణ పేదాలకు గురుకుల పాఠశాలలు నెలకొల్పనుందన్నారు. ఇవే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందనిన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంతమౌనిక, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, పట్టణ పార్టీ అధ్యక్షుడు బాబురెడ్డి, బాలకృష్ణ, నిర్మలారెడ్డి, భీమా ప్రసన్నలక్ష్మి, సుజాత,నాగన్నసాగర్, వహీద్, మీసేక్, శ్రీనుజీ, బాలకృష్ణారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం**

మూసాపేట(అడ్డాకుల), నవంబర్1: నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని శాఖాపూర్ గ్రామంలో బుధవారం కారు గుర్తుకు ఓటు వేయాలని వారు స్థానిక నాయకులతో పాటు కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమని, కానీ నియోజకవర్గంలో నే అడ్డాకులలో అత్యధిక మెజార్టీ రావాలని వారు కోరారు. అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ జయన్నగౌడ్, ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు రంగన్నగౌడ్, కందూరు ఆలయ చైర్మన్ రమేష్‌గౌడ్, భాస్కర్‌నాయడు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

**దేవరకద్రలో...**

దేవరద్ర, నవంబర్ 1: బడుగు బలహీన వర్గాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ధ్యేయమని ఎంపీపీ రమాదేవి, మండలఅధ్యక్షుడు జెట్టి నర్సింహరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటికి గడపగడపకు తిరుగుతు నియోజకవర్గంలో అభివృద్ధికృషి చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికు పట్టం కట్టాలని సూచించారు. ఈ సందర్భంగా వారు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ మండలంలో గత పాలనలో ఎమాత్రం అభివృద్ధికి నోచ్చుకోలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సహకరంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి చెక్‌డ్యాంల నిర్మాణం చేయడంతో భూగర్భజలాలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కౌకుంట్లలో...**

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), నవంబర్ 1: కౌకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో బుధవారం కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల బీఆర్‌ఎస్ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన పనులు, సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వరీ, మండల పార్టీ అద్యక్షులు కోట రాము, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

**మదనాపురంలో...**

మదనాపురం, నవంబర్ 1 : రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీని అధికారంలోకి మళ్ళీ తీసుకువస్తుందని బీఆర్‌ఎస్ పార్టీ కొన్నూరు గ్రామాధ్యక్షుడు అచ్యుత రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాలలో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్యుత రెడ్డి మాట్లాడుతూ గతంలో సామాన్య ప్రజల గురించి ఏఒక్క ప్రభుత్వం ఆలోచించలేదని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే సామాన్యుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని పేర్కొన్నారు. మళ్ళీ అధికారంలోకి బీఆర్‌ఎస్ పార్టీయే వస్తుందని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నా

**భూత్పూర్‌లో...**

భూత్పూర్,నవంబర్1: పట్టణంలోని 1వ వార్డులో సిద్దాయపల్లిలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల వద్ద బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిస్తాపూర్ గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలిస్తేనే పేద ప్రజల సమస్యల పట్ల దృష్టి సారిస్తాడని, ముఖ్యమంత్రి కేసీఆర్‌తో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన ముడా డైరెక్టర్ సాయిలు అన్నారు. అందరు కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలకోటీ, కో ఆప్షన్ అజీజ్, బీఆర్‌ఎస్ నాయకులు బాలస్వామి, వెంకటేష్, రమేశ్, రహమత్, రవి తదితరులు పాల్గొన్నారు.



కొన్నూరు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



దేవరకద్రలో...



భూత్పూర్‌లో...

## మద్యం పట్టివేత

కొత్తకోట, నవంబరు1 : మండలంలోని కానాయపల్లి గ్రామంలో బెల్టు షాపులపై బుధవారం దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వుంచిన మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో తోకల మహేందర్ కిరాణ షాపులో రూ.5600 , ఉప్పరి కొండన్న అనే కిరాణంలో రూ. 3800 విలువ గల మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వాహనం ఢీకొని మహిళ మృతి

కొత్తకోట, నవంబరు1: కొత్తకోట మండలంలోని కనిమెట్ట గ్రామ సమీపంలో 4వ జాతీయ రహదారిపై బుధవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొని మంగమ్మ (38) మృతి చెందినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు.

## కరాటేతో ఆత్మరక్షణ

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 1: కరాటే ఆత్మరక్షణ ఉంటుందని, బాలికలు కరాటే నేర్చుకోవాలని హెచ్‌ఎం జహేదాబేగం అన్నారు. జిల్లాకేంద్రంలోని బాలకల ఉన్నత పాఠశాలలో బుధవారం కరాటే శిక్షణను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు కరాటే శిక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కరాటే శిక్షణను ప్రత్యేకంగా కరాటే మాస్టర్ల అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్కూల్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన కరాటే శిక్షణ అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్లు రవి, సుస్మిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బీచ్‌హ్యాండ్‌బాల్‌కు ఎంపిక

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 1: గోవా రాష్ట్రంలో ఈ నెల 5నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి బీచ్‌హ్యాండ్‌బాల్ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర బాలుర జట్టుకు జిల్లా కేంద్రానికి చెందిన చంద్రకాంత్ ఎంపికయ్యాడు. జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికావడంపై హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి జీయావుద్దీన్, ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, ముహిబ్‌ఉల్ రహెమాన్, ఉబేద్, అహ్మద్‌హుస్సేన్, ప్రదీప్‌కుమార్ అభినందించారు. జాతీయస్థాయి టోర్నీలో ప్రతిభ చాటి జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాక్షించారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 1: చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్ ఉంటుందని ఎన్‌టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గోవాలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి నెట్ బాల్ టోర్నీలో కళాశాల విద్యార్థిని ముస్కాన్‌బేగం రాష్ట్ర జట్టు తరపున ప్రతిభ చాటి పతకం సాధించారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారని, జాతీయస్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎసీసీ క్యాంప్ ప్రారంభం

పాలమూరు, నవంబర్ 1: మండలపరిధిలోని జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం 8వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే ఎన్‌సీసీ క్యాంప్‌ను కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్‌కే సింగ్ ప్రారంభించారు. క్యాంప్‌లో వివిధ పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలల నుంచి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొనున్నట్లు తెలిపారు. శిక్షణలో వివిధ రకాల శిక్షణలు, డ్రిల్, ఫైరింగ్, గేమ్స్, కల్చరర్, దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సుభేదార్ మేజర్ కుల్‌దీప్‌సింగ్, కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ గురురాఘవేంద్రరెడ్డి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎన్‌సీసీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.